

*



పౌర్ణమి వెన్నెల పరవశంగా నవ్వుతోంది.

తమలపాకుల చిలక భర్తకి అందించి "ఏమిటి ఆలోచిస్తున్నారు ?" అన్నది సుభద్ర. చక్రపాణి మందహాసంతో "దేవిగారు చెప్పిన సంగతే" అన్నాడు.

"ఏదయినా నిశ్చయానికి వచ్చారా ?"

"దేవిగారి ఆనతి మీరగలమా ?"

"గొప్ప ! అక్కడికి అంతా నా యిష్టప్రకారమే జరుగుతున్నట్లు ?"

"కాక ?"

"అవున్లెండి ! మీ అంతటి భార్యావిధేయులు యీలోకంలో ఉన్నారా ?"

"అదేం ప్రశ్న ? భార్యావిధేయు డయితేనేగాని ఆమె కోర్కెలు తీర్చడా మగవాడు ?"

"ఊహూ."

సుభద్ర స్వరంలోని కొంటెతనం చక్కిలిగింతలు పెట్టింది చక్రపాణికి. పరవశపడటంతో ఆమెవంక చూసి "నీకు విధేయుడనేగా సుభా ?" అన్నాడు.

"థాంక్స్" అన్నది సుభద్ర కొంటెగా.

"ఈవాదన కేంగాని, ఆడపిల్లంటే అమిత దూరాన ఉండే మన రాజాగాడు అమాంతం ఈ ఇందిరా ప్రణయంతో తలమునకలై పోవడానికి కారణం ఏమిటంటావు?"

45-వ పేజీ చూడండి

*

"ఎన్ని సంగనాధిపేషాలు వేసినా అసలు సంగతి మీకు తెలుసునని చరిత్రకారుడు పసిగట్టక మానడు. ఆ తరువాత .... నాకేం—నీమీదే తోలెడన్ని దుమ్ము వారాలు వేసేస్తాడు, మోసగత్తె అనే విశేషణంతో ప్రారంభించి."

"ఎవడా పెద్దమనిషి ?"

"రామ రామ ! మరీ అలా మాట్లాడకు సుభా ! ఏదయినా వింటే పవిత్ర భారత స్త్రీ దిగజారిపోయిందని ఆత్మహత్య చేసుకోగలదు."

"మంచిదేగా ? మీ డాక్టర్ల పని తేలికవుతుంది.' సంభాషణ అతీరున కొండలూ, అడవులూ పట్టి సాగిసాగి చివరికి మళ్లీ మొదటిచోటుకి జేరుకుంది. చక్రపాణి మళ్లీ అడిగాడు : "నీ ముద్దుల మరిది ఇందిరను ప్రేమించడానికిగల కారణం ఏమి ?" అని.

సుభద్ర కూడా ఆ ప్రశ్న తనను తాను వేసుకుంది. నిజమే మరి. "అప్సరస"ల్లాంటి అడపిల్లలు అతనితోబాటు కాలేజీలో చదువుతున్నారు. వాళ్లవిషయం సరేసరి అమాటకొస్తే కలలోనయినా తలచినవాడు కాదు రాజా. ఈ ఇందిరను చూశాక దాదాపు వెర్రివాడయిపోయాడు. ఆ అమ్మాయి కనుముక్కుతీరు బావుంటుంది. రెండు జెడలు వేసుకుంటుంది. హిందీ చదువుతోంది కాని ఆ విషయాలవల్ల రాజా ఆకర్షింపబడలేదు. ఆమె సౌందర్యం వెనుక నిక్షిప్తమయి ఉన్న కోమల హృదయం, ఆత్మగౌరవం, మాటల్లోగాక చేతల్లో త్యాగం ప్రదర్శించగల ధీరగుణం ఆమెకున్నాయి. ముక్కుపచ్చలారని పదహారేళ్ల పిల్లలో అంతటి ఉదాత్తత ఉండటం అపురూపమే. అంతేకాదు. ఆ తండ్రి ఆమెకు కన్నబిడ్డలా ఉంటాడు. నిజమే. ఆమె సౌందర్యవతిగా గొప్పది కాకపోయినా మానసంలో మహారాణివంటిది.

అవిషయాలే చెప్పింది సుభద్ర భర్తతో.

"అయితే ఆ అమ్మాయి నీకూ నచ్చిందన్నమాట ?" అన్నా డతను

"అక్కడికి మీకు నచ్చనట్లు"

"క్షమస్వ పరమేశ్వరి ! రేపు సాయంత్రం సూర్యారావుగారితో మాట్లాడతా నన్నానుగా ?"

పకపక నవ్వింది సుభద్ర.

*　　*　　*

చక్రపాణి ఆ పర్ణకుటీరం లాంటి తోటలోకి అడుగుపెడుతూనే మొక్కలకు పాదులుచేసి నీళ్ళుపెడుతున్న సూర్యారావుగార్ని చూశాడు ఆయనా ఇతడిని చూసి "మీరా డాక్టరుగారూ ? రండి రండి" అన్నాడు సాదరంగా. మొక్కలన్నా, పువ్వులన్నా అమితమయిన సరదా అతనికి. అందుకు తోడు ఆరోజు తీరిక కూడా అవటాన ఒక్కొక్క మొక్కసంగతే అడిగి చెప్పించుకున్నాడు చక్రపాణి నిరాడంబరంగా, అందంగా ఉంది ఆ చిన్న తోట పూలమొక్కలూ, కాయగూరల మొక్కలూ అన్నీ జీవంతో నవనవలాడుతున్నాయి. అన్నీ చూశాక "అంతాబాగానే ఉంది గాని ఈ గడ్డిపూలు ఎందుకు పెంచుతున్నారు ?" అన్నాడు చక్రపాణి వాటిద్వారా రోగక్రిములు పాకుతున్నాయని అతను విని ఉన్నాడు.

17–వ పేజీ తరువాయి

"అనారోగ్యకరమయినవే కావచ్చునని చక్రపాణిగారూ ! కాని అనారోగ్యం కలిగిస్తాయని తెలిసి కూడా తపాయనిక ఎరుపుల్ని ఎందుకు పెరగనిస్తున్నారు ?"

"అందుకు కాకపోయినా .... వాటిలో అందం ఏముంది చెప్పండి ? యావద్భారత ఖ్యాతి సంపాదించిన చిత్రకారులు కదా మీరు ?"

సూర్యారావుగారు నవ్వాడు. "ఖ్యాతి రావడానికీ వీటిని పెంచడానికీ కారణం ఒకటే చక్రపాణిగారూ ! అది నాలోని సౌందర్యపిపాస. సౌందర్యానికి హద్దులూ, భేదాలూ లేవు. ఉన్నాయనుకోవటంలోగల ఆత్మవంచన స్వార్థమూ మానవుడ్ని అధఃపతితుడ్ని చేస్తున్నాయి. లేకపోతే ఈ అణ్వస్త్ర నిర్మాణానికి అర్థం ఏమిటి ? కొన్ని రహస్యాలు అలా ఉండిపోవటంలోగల అందం తెలిసినతరువాత నశించిపోతుంది. ఆ నాశనం ఆత్మ వినాశనానికి దారితీస్తుంది" అన్నాడు.

చక్రపాణి మాట్లాడలేదు.

---

రోగి:–డాక్టరుగారూ! నేనింకా ఎంతకాలం బ్రతుకుతాను.

డాక్టరు :– పరవాలేదు! నాముందు పనిచెయ్యడం మొదలు పెట్టేదాకా బ్రతుకుతావు.

సి. మల్లిఖార్జునరావు (కాకినాడ.)

---

"ఇహ ఈ గడ్డిపూల సంగతి అంటారా ? వాటి వెనక ఒక దీనమయిన గాథ ఉంది. ఆ గాథకూ నా నేటి జీవితానికీ సంబంధం ఉంది ఆ సంబంధం నా జీవితాంతమూ ఉండవలసిందే. నా బాధ్యతలు గుర్తుచేవాలిసిందే."

చక్రపాణి కించిత్ చకితుడై "గాథ ?" అన్నాడు.

"ఊఁ ! వింటారా ?" సూటిగా అతని వంక చూస్తూ అడిగాడు సూర్యారావుగారు

చక్రపాణి తల ఆడించాడు.

సూర్యారావుగారు మన్నయిన చేతులు కడుక్కుని మొక్కలమధ్య ఒత్తుగా పెరిగిన పచ్చిక మీదకు దారితీశాడు

ఇద్దరూ కూచున్నారు

"నాకు ముప్ఫయి సంవత్సరాల వయసు ఒచ్చిందాకా, యుక్తవయసు వచ్చిననాటినుంచీ 'చిత్రకళారాధనే' ముఖ్యాశయంగా ఉండేది ప్రతిదినమూ సాయంత్రంపూట గోదావరి తీరానికి పోయి చూస్తూ కూచునేవాడిని ఆ అలలలో, సుడులలో నాకు చిత్రాలకు వలసిన వస్తువులు లభించేవి. నాకు ఖ్యాతిని, అహంకారాన్నికూడా తెచ్చిపెట్టింవగలిగాను.

మా కుటుంబం ఆర్థికంగా పై అంతస్తులోది కాకపోయినా జీవనానికి ఒకరికి చాచా మనుపసిన అవసరం ఏనాడూ కలగలేదు. నా భార్య కూడా నా కృషికి ఎంతో ప్రోత్సాహమిచ్చేది. మా దాంపత్యం అన్యోన్యమయిన అనురాగపూరితమయినది.

ఒకనాడు మామూలు ప్రకారం గోదావరి తీరానికి వచ్చాను. మామూలుప్రదేశంలో ఒంటిగా కూచుని నిండుగా ఉరకలతో, పరుగులతో ప్రవహిస్తున్న ఆమెను చూస్తూ నాలో కలుగుతూన్న ఆవేశానికి రూపం కల్పించుకో నారంభించాను. ఆ స్థితి చివరికి నా హృదయంలో, యువ్వన ప్రౌఢత్వంలో సౌందర్యవిలసిత అయిన యువతి చిత్రాన్ని ప్రతిష్ఠించింది. అవును! అదే ఆవేశం ! అదే తొందర, అదే అనిపించింది. నా ఆనందానికి హద్దులు లేవు. దిగ్గున లేచి ఇంటికి బయలుదేరబోయాను

అప్రయత్నంగా ఆగిపోయాను.

అనుమయాన చీకటి పడిపోయింది. స్నానాలకి వచ్చినవారిలో చాలామంది ఇళ్లకు వెళ్లిపోయారు. ఒక స్త్రీ మాత్రం వడివడిగా నీటివద్దకు వెళుతూ కనిపించింది. ఆ నడిలో అసహజమయిన అశాంతి నియమయిన తొందర అగుపించింది నాకు. ఆమె అలాగే వెళ్లిపోతోంది. నేను అచేతనంగా ఉండలేకపోయాను. రెండు అంగల్లో అక్కడికి జేరుకున్నాను. నదిలో దూకబోయిన ఆమెను ఆపి "ఏమిటమ్మా ఈ పని ?" అన్నాను గద్దింపుగా. ఆమె భోరుమని నా పాదాలవద్ద వాలిపోయింది. నయానా భయానా ఆమెను ఊరడించేసరికి పావుగంట పట్టింది. ఆమె గాథ నాకు ఆమె వివరించకుండానే అర్థమయింది. అనుమయాన ఆమె నిండు చూలాలు. స్త్రీని దేవతగా పూజించే ఈ దేశంలోని ఒక యువకుడు ఆమెను అవహాస్యానికి వాడుకుని వదలివేశాడు. యువ్వనపు ఆవేశం నాలో కట్టలు తెంచుకుంది. ఆమె జీవితాన్ని చక్కదిద్దాలనే అభిలాష పొడుకుంది ఆమెను నాకు తెలిసిన ఆసుపత్రిలో జేర్పించి ఆమెవద్దనుంచి వీలయినంత సమాచారం సేకరించి అన్వేషణ ప్రారంభించాను.

రెండురోజులు గడిచాయి

ఆ రెండు రోజులూ ఆ అమ్మాయే ఆలాపన అయిపోయింది నాకు మనసు కలతజెందిపోయింది. మూడవరోజున ఆమెను చూసి ఆసుపత్రినుంచి యింటికి జేరుకున్నాను బయట గదిలో నా బావమరిదీ అత్తగారూ కన్పించారు నన్ను చూసి ముభావంగా పలకరించి ఊరుకున్నారు ఆ కొత్తరకం సంఘటన నాకు విస్మయం కలిగించింది. లోపలకు వెళ్లి నా భార్యను అడిగాను. ఆమె తీరూ అలాగే కనపడింది నా కిదేమీ అర్థం కాలేదు. నిగ్గదీసి అడిగేసరికి "లీల ఎవరు ?" అన్నది దిగ్భ్రాంతుడ్నై "ఎందుకు ?" అన్నాను.

ఆతరువాత చాలా రభస జరిగింది నా భార్యకు ఆమె తమ్ముడూ, తల్లీ నూరిపోయవలసిందంతా నూరిపోశారు. నా మాటలు, విన్నపాలు ఆమె

మీదా కూడా అసహ్యం పుట్టింది. కోపంతో ఆ రాత్రే యిల్లు విడిచి వచ్చాను. పిచ్చివాడిలా ఊరంతా తిరిగి తెలతెలవారుతూండగా ఆసుపత్రి చేరుకున్నాను. హడావుడిగా పోతూన్న నర్సు నన్ను చూసి ఆగి "మీరుగారు యింకో కాసేపట్లో ప్రసవిస్తారు" అని చెప్పేసి వెళ్లిపోయింది. నేను అనుకున్నట్టు అక్కడే కూచుండిపోయాను. దాదాపు మూడుపావుగంట గడిచింది. కాన్పు చాలా కష్టమయింది ఆడపిల్ల కలిగింది లోపలకు వెళ్లాను. నన్ను చూసి ఆనందబాష్పాలు రాల్చింది పిచ్చిపిల్ల.

ఆ రాత్రే ఆమె కన్నుమూసింది, పాపను నా చేతిలో పెట్టి. ఆ సంఘటన నాలో కసిని ప్రజ్వలింపజేసింది అందరిమీదా. అమాయకులమీద పగ సాధించే ఈ సంఘాన్ని అవమానించి కక్ష తీర్చుకోవాలనిపించింది క్రోధంతో వణికిపోతూ యింటికి వెళ్లాను. ఇంటిముందు చాలా మంది జనం గుమికూడి కనిపించారు— లోపలకు వెళ్ళాను. నా భార్య ఆత్మహత్య చేసుకుంది

ఆతరువాత ఏమయిందో నాకే తెలియదు. నాలో పెరిగిపోయిన కసిని చిత్రాలు రూపంలో వెళ్లగక్కాను. కాని అవి పేలవంగా వెలవెలపోయాయి. బొమ్మలు గీయాలంటే నిర్మలమయిన అంతఃకరణ అవసరం. అది లోపించటంతో నా కుంచె స్వాధీనం తప్పింది. అపజయాలు నన్ను కుంగదీశాయి పూవులమ్మిన ఊళ్లో కట్టెలమ్ముకోలేక పోయాను పసిపిల్లను తీసుకుని ఈ ఊరు చేరుకున్నాను. ఈ కుటీరం నిర్మించుకుని ఆమె పెంపకమే ధ్యేయంగా ఈ పదహారు సంవత్సరాలూ గడిపాను

ఆ పిల్లే మా ఇందిర

అమె ఎలాంటిదో మీకు తెలుసు. నా జీవితంలో నేడు ఏకైక ఆశాకిరణం అమే డాక్టరుగారూ! అదే అనరా! ఆమె కీసంగతులన్నీ తెలుసు. ఆమెకు ఆనందకరమయిన భవిష్యత్తు ఉండాలంటే అది అవసరమనిపించి నేనే చెప్పాను. అయితేనేం? ఆమెకు నేనే సర్వస్వం. ఒక్కొక్కసారి అనిపిస్తుంది. ఆమెతల్లి ఈనాడు బ్రతికే ఉంటే ఆ బంగారు తల్లిని చూసి ఎంత మురిసిపోయేదో అని."

ఆఖరిమాటలు అంటూ వుంటే సూర్యారావుగారి గొంతు గాద్గదికమయింది నయనాలు అశ్రుసిక్తాలయినాయి చక్రపాణి నిట్టూర్చాడు. ఎంతటి వేదన ఉంది ఆయనలో?

ఆతరువాత కొంతసేపు మౌనంగా గడిచిపోయింది. బాగా చీకటిపడిపోయింది. చక్రపాణి లేచి "ఇహ నేను సెలవు తీసుకుంటాను" అన్నాడు భారంగా.

"పదండి."

ఇద్దరూ వీధిదాకా వొచ్చారు చక్రపాణి కారు ఎక్కి "వస్తాను" అన్నాడు చేతులు జోడించి. సూర్యారావుగారు ప్రతినమస్కారం చేశాడు. కారు కదిలింది.

* * *

ఇంటికి వొచ్చిన చక్రపాణి భార్యవంకా తమ్ముడివంకా మామూలుగా చూడలేకపోయాడు. ఇందిర గతజీవితం ఎలాంటిదో తెలియనివేళ అతడు సోదరుడి కోరికనూ, భార్య అభ్యర్థననూ మన్నించగలిగాడు. ప్రస్తుత పరిస్థితి వేరు. ఈ వివాహం జరిగే అవకాశం లేదు. తాను అంగీకరించినా తన తండ్రి అంగీకరించడు. అయితే అతనికి తమ్ముడిమీద కలిగిన జాలి తను విన్నది చెప్పటానికి అవరోధం కలిగించింది

అందుకే అతడు ఆ మరునాడు రాత్రి సుభద్ర గుచ్చిగుచ్చి అడిగిందాకా అసలుసంగతి చెప్పలేకపోయాడు. అంతా విన్నాక "అయితే ఈ పెళ్లి జరగదంటారా?" అన్నది సుభద్ర.

"నాన్నగారు ఒప్పుకోరు."

"మీకు యిష్టమేనా?"

ఆ ప్రశ్నకు చప్పున జవాబు చెప్పలేకపోయాడు చక్రపాణి. అతని అభిప్రాయం ఏమిటో తెలిసే సుభద్ర ఆ ప్రశ్న అడిగింది.

"చూడండి! ఇంతటి స్వల్పవిషయాన్ని మీరింతగా పట్టించుకోవటం మీ చదువుకీ, గౌరవానికీ తగిందికాదు. ఎవరో చేసిన తప్పు అది. అమె ఎందుకు బాధపడాలి? ఆ అమ్మాయిలో ఏ లోటూ లేదని మీకూ తెలుసుగదా?" అన్నది సుభద్ర అనునయంగా.

"ఇవన్నీ పుస్తకాల్లో కబుర్లు సుభా!.... ఇక నువ్వూ వాడూ దానిసంగతి మర్చిపోండి" అన్నాడు చక్రపాణి చివరిమాట అదే అన్నట్లు.

సుభద్ర ఏమీ మాట్లాడలేదు అయితే యిప్పుడేం జరిగేటట్లు? ఈ వివాహం తప్పక జరుగుతుందని తాను మరిదికి హామీ యిచ్చింది అందుకు భిన్నం జరిగితే ఆ అమాయకుడు చాలా దారుణమయిపోతాడు జరగాలంటే (వివాహం) తన మామగారు ఒప్పుకోవాలి అందుకోసం పల్లెటూళ్లో ఉన్న ఆయనకు ఉత్తరమన్నా రాయాలి, లేదా ఆయన ఇక్కడకన్నా రావాలి.

మరునాడు కాఫీలు తాగేసిన తరువాత సుభద్ర ఒంటిగా ఉండటం చూసి రాజా వొచ్చాడు. రెండు సార్లు గొంతు సవరించుకుని ఏదో అడగబోయి … అన్నాడు.

"ఊఁ!" అన్నది సుభద్ర.

రాజా వీధిలోకి వొచ్చాడు. అతనికి వదినె వైఖరీ, అన్నగారి వైఖరి అణుమాత్రం కూడా అర్థంకాలేదు. సూర్యారావుగారి యింటికి చక్రపాణి వెళ్లడం, అక్కడ చాలాసేపు వాళ్లిద్దరూ బాతాఖానీ వెయ్యడం తాను ఆ ఇంటికి ప్రదక్షిణాలు చేసి కనిపెట్టాడు. ఏం మాట్లాడుకున్నారో మాత్రం తెలియలేదు ఆ ఇందిర ఉందంటే ... అయ్యబాబోయ్! మాట్లాడినంతసేపట్లో మొదటి కాసేపు సరిగానే ఉంటుంది ఆ తరువాత తాను ఏమయినా అడిగితే అసలే పెద్దవయిన కళ్లు మరీ పెద్దవిచేసి హడలగొట్టేస్తుంది అయితేనేం? అలాంటి అమ్మాయి ఈ లోకంలోనే లేదు

రాజా ఆలోచనల్లోంచి తేరుకుని రోడ్డుని గమనించాడు అప్పటికిగాని అతనికి తాను సెంటర్‌కి వొచ్చానన్న సంగతి స్ఫురించలేదు రోడ్‌కి అవతల అతనికి తెలిసిన మెడికల్ స్టోర్సు ఒకటి ఉంది. అందులో ఆప్తమిత్రుడయిన ఆదిమూర్తి పని చేస్తున్నాడు. రాజా అందులోకి వెళ్లాడు. మిత్రుడు ఇతన్ని చూడంగానే "ఏం భాయ్? మరీ నల్లపూసయిపోయావు?" అన్నాడు రాజా సమాధానంగా చిరునవ్వు నవ్వి పక్కగా వేసిఉన్న కుర్చీలో కూచున్నాడు మరుక్షణాన ఏదో వింతవాసన సోకినట్లయి గుమ్మంవైపు చూశాడు ఇందిరా మరో అమ్మాయి కిలకిల నవ్వుకుంటూ లోపలికి వొచ్చారు. స్నేహితురాలు ఏదో మందు కావాలని అడగటం ఆదిమూర్తి ఇవ్వటం ఆమె ఖరీదు చెల్లించి ఇందిరతో సహా వెళ్లిపోవటం చకచకా జరిగిపోయాయి. ఇంతసేపూ రాజా వాళ్లవేపు క్రీగంట చూడటం మినహా చేసిందేమీ లేదు. ఇందిరను పలకరించాలనిపించినా ఫలితాలు దారుణంగా ఉంటాయేమోనని భయపడి మానేశాడు అరనిముషం తరువాత "ఏవిట్రా? అలా తెల్లమొహం వేసుక్కూచున్నావ్? ఆ ఇందిరగాని నీకు తెలుసా?" అన్నాడు ఆదిమూర్తి.

రాజా ఉలిక్కిపడి "ఏదో కొద్దిగా" అన్నాడు.

"ప్రణయమా?"

రాజా అర్థమైనట్లు" అన్నాడు కంగారుగా.

"నీ మొహమే చెబుతోందిలే. కాని ఒక్కమాట భాయ్! ఈ కథ సుఖాంతం కాదు. ఆ అమ్మాయికి బావవరస అయే యువకుడు ఒకతను ఉన్నాడు. నాగార్జునసాగర్‌లో యు. డి. సి గా పనిచేస్తున్నాడు అతనంటే ఈమెకి ఈమంటే అతనికీ ..."

ఆతరువాత ఆదిమూర్తి చెప్పలేకపోయాడు. ఎందుచేతనంటే ఒక బొమ్మ దడుగుల కార్తి" "కాఫీ డాన్ ప్లీజ్" అంది దబాయిస్తున్నట్లుగా.

మిత్రుడు చెప్పిన విషయం రాజాని కుంగిపోయేలా చేసింది. సూర్యారావుగారి యింటికి వెళ్లిన తన అన్నగారు కూడా ఈ సంగతే వినివుంటాడు. తనతో చెప్పలేక వొదిన బాధపడుతూ ఉండి ఉంటుంది ఆ నిర్ణయానికి వొచ్చిన రాజా మిత్రుడితోకూడా చెప్పకుండా సరాసరి యింటికొచ్చి పడ్డాడు.

ఆసామి:-(సర్వరుతో)ఇంతకూ నువ్వు తీసుకొచ్చింది కాఫీయా? టీయా?

సర్వరు:-ఆ మాత్రం తెలీక పోతే ఎట్లా! వాసన చూడరాదూ! ఆముదం వాసనవేస్తే కాఫీ! కిరసనాయిలు వాసనవేస్తే టీ!

చిమ్మపూడి శ్రీరామమూర్తి (సిరికొండ)

తెబ్బతిన్నది. అతని ఆలోచనల్లో, మనసులో, ఆశల్లో ఇందిరతప్ప మరేమీ లేదు. ఆమెను తనదాన్ని చేసుకుంటాడనీ, ఆనందంగా సంసారం చేస్తాడనీ కలలుగన్నాడు. ఆ కలలు నేడు కూలిపోయాయి. తన జీవితం నిస్సారమై, వ్యర్థమై నాశనం కావలి సిందే మోకాళ్లలో తలపెట్టుకుని అలాగే పడక కుర్చీలో వాలిపోయాడు. కొంతసేపటికి "అలా కూచున్నావేంరా రాజా ?" అన్నమాట విని అతను కళ్లు తెరిచి ఎదురుగా చూశాడు ఆశ్చర్యంతో "ఎప్పుడొచ్చారు నాన్నా ?" అన్నాడు లేస్తూ.

శేషయ్యగారు కూచుని "అంతా ఓ గంట యింది .... బాగా చదువుతున్నావా ?" అన్నాడు.

"ఆ" అన్నాడు రాజా.

"ఏమిటి విశేషాలు ?"

తండ్రి ప్రశ్నకు ఏం జవాబు చెప్పాలో తోచలే దతనికి. "ఏవున్నయ్ ?" అన్నాడు కొన్ని క్షణాలు నిశ్శబ్దంగా గడిచాయి. ఆయన లేచి "సమయా నికి అన్నయ్య ఇంట్లో లేకుండా వెళ్లాడు" అను కుంటూ వెళ్లిపోయాడు. రాజా ఆమాటకి కించిత్ ఆశ్చర్యపడి మళ్లీ తన మామూలు స్థితికి వెళ్లి పోయాడు.

ఆ రాత్రి మావగారికి పక్కా అదీ వేయించి ఆయన దానిమీద విశ్రమించాక సుభద్ర వొచ్చి కాస్త అవతలగా గోడనానుకుని నిలబడింది. కోడలు ఏదో మాట్లాడటానికి వచ్చిందన్న విషయం గ్రహించిన శేషయ్యగారు "కూచోమ్మా" అన్నారు. సుభద్ర చాపమీద కూచుని "రాజా పెళ్లిసంగతి ఏమయినా ఆలోచిస్తున్నారా ?" అన్నది సమా ధానం తెలిసినా.

శేషయ్యగారు చిరునవ్వు నవ్వి "ఎందుకు లేదమ్మా ? .... ఏం ? నీకు తెలిసిన అమ్మా యెవ రన్నా వున్నదా ?" అన్నాడు.

సుభద్ర ఇందిరసంగతి చెప్పి "రాజా ఆ అమ్మా యిని చేసుకోవాలని ముచ్చటపడుతున్నాడు ఆయన్ని కనుక్కొమంటే .... " అర్థోక్తిలో వూరుకుంది

"మనపెళ్లివారం కదా ?"

"అందుకు కాదు"

"మరి ?"

సుభద్ర అసలు సంగతి చెప్పేద్దా మనుకుంది. కాని అందువల్ల అవాంఛనీయమయిన పరిణామాలు కలుగవచ్చునని "ఆయనకి క్షణం తీరిక ఉండదు. మీరే చూశారుగా ? అలాగే ఏ మిత్రుడో వొచ్చి తన కేసులో సాయంచెయ్యటానికి పిలిస్తే వెళ్లి పోతారు. ఇవాళ గుంటూరుతో అయిపోయింది ఒకోసారి అంతకన్నా దూరప్పూళ్లు కూడా వెళ్తూ ఉంటారు" అన్నది

"ఏం చేద్దా మంటావు ?"

"ఆ అమ్మాయిని రేపు మనయింటికి పిలి పిస్తాను. మీరు చూద్దురుగాని పలుకూ, నడతా మీకు నచ్చితే ఏ పేరిశాస్త్రిగారినో పంపి మాట్లా డించవచ్చు"

"కులమూ గోత్రమూనో ?"

"వాళ్లు మనవాళ్లే మీకు తెలిసే ఉండాలి. సూర్యారావుగారని ఆర్టిస్టు"

"సూర్యారావా ? .... బక్కగా ఎర్రగా ఉంటాడు కదూ ?"

భయపడిందికూడా.

"నిన్నటిదాకా నాకూ తెలియదు. ఇవాళ బస్సులో వొస్తూండగా కలిశాడు; ఆయనా మరో పిల్లాను. ఆ అమ్మాయే అయితే ఈడూ జోడూ బాగానే ఉంటుంది"

"రేపు చూస్తారుగా ? ఇంతగా ఎందుకు చెబుతున్నానంటే వారం రోజుల్నించీ రాజా వేళకి అన్నమయినా తినకుండా పిచ్చిగా తిరుగుతున్నాడు. నాకూ ఓపట్టాన తెలిసిందికాదు బలిమాలగా బతి మాలగా అతనే చెప్పాడు పిచ్చిబాబు కన్నీళ్లు పెట్టుకున్నాడు" శేషయ్యగారు కళ్లు వత్తుకోవటం గమనిస్తూ అంది సుభద్ర.

"అలాగేనమ్మా ! నాకూ వాడిసుఖమేకదా కావలిసింది" అన్నా డాయన.

సుభద్ర ఆ తరువాత మరేమీ మాట్లాడలేదు. మావగారి దగ్గర్నుంచి సెలవుతీసుకుంది.

* * *

రాజాకి తన వొదినెకూ తండ్రికీ జరిగిన సంభా షణ తెలియదు. అతన్ని నైరాశ్యం పూర్తిగా ఆవ హించింది. కథ అంతానికి వచ్చిందని అనిపించింది. స్నానాదులు కాంగానే బట్టలు వేసుకుని రోడ్


32 వ పేజీలో

వెలుగు

బొంబాయి ఆంధ్ర మహాసభ

బహుమతి కథ.


మీదికి వొచ్చాడు అయోమయంగా నడుచుకొంటూ సూర్యారావుగారి కుటీరం పరిసరాలకి వచ్చాడు. అతని కిప్పుడు ఒక్కటే ఆశ. ఇందిరను ఒకసారి చూడాలి. ఆ తృప్తి అయినా ఉంటే ......

రాజా ఆ రోడ్డుమీద నాలు గయిదుసార్లు తిరి గాడు తాయిలంగారి దర్శనభాగ్యం కలగలేదు అత నిలో బాధ, ఉక్రోషమూకూడా పెరిగిపో సాగాయి తెగించి ( ? ) ఇంటోకి వెడదామంటే అది వరకు లేని బెరుకు ఆవహిస్తోంది చివరిసారి అని నచ్చచెప్పుకుని ఆ యింటిముందుగా వొచ్చాడు. ఆ గుమ్మం దాటుతోండగా సూర్యారావుగారు బయ టికి వొచ్చాడు. ఆయనకళ్లు నిప్పులు కక్కు తున్నాయి రాజాను చూసి ఆగి "చూశావా నాయనా ఎంతపని జరిగిందో ?" అన్నాడు

"ఏమిటి ?" అన్నాడు రాజా అయోమయంగా.

"ఎవడో త్రాష్టుడు అమ్మాయికి ఉత్తరం రాశాడు పోలీసురిపోర్టు ఇద్దామని బయలుదేరు తున్నాను" అన్నా డాయన కోపంతో వొణికిపోతూ.

"ఉత్తరమా ?" అన్నాడు రాజా తెల్లబోయి.

"ఊఁ"

"సంతకం చేశాడా ?"

"ఆ ! ఎవడో అదిమూర్తిట."

అపుడు తనకు మిత్రుడయిన .... అతనికి అను మానం తీరలేదు. ఏ టింకోదేమో ? గభాయిన సూర్యారావుగారిచేతిలో ఉత్తరం లాక్కుని దస్తూరీ చూశాడు అతని అనుమానం తీరిపోయింది. ఎంత నాటకం ఆడాడు దుర్మార్గుడు ? ఇదా కథ ? అను కున్నాడు. సూర్యారావుగారు అతని భావాల్ని అర్థం చేసుకునేపరిస్థితిలో లేదు. "పద నాయనా ! పో ..."

అంతే ! ఆ తరువాత ఆయన నోటివెంట మాట రాలేదు. బాధతో మెలితిరిగిపోసాగాడు. రాజా కంగారుగా సాధ్యమయినంతవరకూ అదుముకుంటూ ఆయన్ని భుజాని కానించుకుని లోపలకు దారి తీశాడు. అప్పుడే వంటింటిలోంచి వచ్చిన ఇందిర అది చూసి పరుగున వచ్చి "ఏమిటి నాన్నా ?" అన్నది గాభరాగా. రాజా ఆమెను వారించి "భయ పడకండి ! ఫ్రాన్స్ మళ్లీ వచ్చినట్లుంది. అన్న య్యకు ఫోన్‌చేసి వస్తాను. అందాకా యిక్కడ కూచోండి" అంటూ తొందరతొందరగా బయ టకు వచ్చాడు.

ఫోను అందుకున్నాక కాని అతనికి గుర్తు రాలేదు చక్రపాణి గుంటూరు వెళ్లాడని. అయితే ఒకటి అనిపించింది. అతనికి అన్నగారు వూరు గూరు వెళ్లినా తెల్లారేసరికి వచ్చెయ్యడం అను భవమే. ఇప్పుడూ వచ్చి ఉండవచ్చు రాకపోతే .... అతను ఫోన్ చేశాడు రిసీవ్ చేసుకున్నది చక్ర పాణే ! రాజా ద్విగుణీకృతోత్సాహంతో సంగతంతా చెప్పి అయిదు నిముషాల్లో వస్తున్నా నన్న అన్న గారి మాట విని ఒక్క అంగలో సూర్యారావుగారి యింటికి వచ్చిపడ్డాడు.

అన్నట్టుగానే అయిదు నిమిషాల్లో చక్రపాణి కారుదిగాడు. అతడితోపాటు తన తండ్రి కూడా దిగటం చూసి ఆశ్చర్యపోయాడు రాజా. ఆయన మాత్రం కొడుకును చూడంగానే చిరునవ్వు నవ్వి "పద" అన్నాడు. అంతా లోపలికి వచ్చారు. చక్ర పాణి కూర్చుంటూనే సిరెంజి తీసి మందు ఎక్కిస్తూ "నాన్నగార్ని ఆవేశపడనివ్వద్దని చెప్పాను గామ్మా ?" అన్నాడు.

ఇందిర "పొద్దున్నే పేపరు రావటం కాస్త ఆలస్యమయింది. దానికోసం ఆయన లోపలికి బయ టికి తిరిగారు చాలాసేపు. ఇంతలో ఏమయిందో బట్టలు వేసుకుని బయటకు వెళ్లిపోయారు అదరాబాదరాగా. పదినిముషాల తరువాత మీ తమ్ముడుగారే ఆయన్ని లోపలకు తీసుకువచ్చారు" అన్నది

"ఏం జరిగిందండీ ?" అన్నాడు చక్రపాణి.

సూర్యారావుగారి ఆయాసం కాస్త ఉపశ మించింది గుండెల్ని చేత్తో రాసుకుంటూ మెల్లిగా జరిగింది చెప్పాడాయన : "ఈ ఉత్తరం గుమ్మంలో పడేసిఉంది. చూడంగానే వొళ్లు స్వా తెలిసిందికాదు" అన్నాడు చివరికి.

"పోన్లెండి ! ఆ విషయమే తలుచుకు హైరాన పడకండి" అన్నాడు చక్రపాణి

కొన్నిక్షణాలు మౌనంగా గడిచాయి. అంత సేపూ గోడలవంకా వాటికి తగిలించివున్న చిత్ర పటాల వంకా చూస్తూ కూచున్నాడు శేషయ్య గారు. ఆ చిత్రాల్లో చాలాభాగం సూర్యారావు గారు గీసినవే. శేషయ్యగారిని అవి ఎంతో ఆక ర్షించాయి. వయసులో ఉన్నప్పుడు ఆయనకే

ఉండేది. సాధారణంగా అలాంటి వ్యక్తులకి తన పిల్లవాళ్లను చూస్తే అభిమానం కలుగుతుంది. శేషయ్యగారికి కలిగింది.

చక్రపాణి లేచి నిలబడ్డాడు. ఇందిరతో ముందుగా సంగతి చెప్పేసి బయలుదేరబోతూ "రండి నాన్నా" అన్నాడు. శేషయ్యగారు లేచి "విశ్రాంతి తీసుకోండి సూర్యారావుగారూ ! మీతో పనుంది. సాయంత్రం కలుస్తాను" అన్నాడు. సూర్యారావుగారు చిరునవ్వుతో "అలాగే" అన్నాడు.

తండ్రీ, కొడుకు రిక్షామీద బయటకు వచ్చి కారెక్కారు.

ఇంటికి చేరిందాకా అంతా మౌనంగానే ఉన్నారు. చక్రపాణి అంతరాంతరాల్లో తండ్రి ఎందుకు తనతో అక్కడికి వచ్చాడా అని ఆలోచిస్తూనే ఉన్నాడు. ఆ ఆలోచనల్లో అతడికి సాక్షాత్కరించింది సుభద్ర రూపమే. ఆమె ఇందిర గురించి పకాలా పుచ్చుకుందన్న విషయం అతనికి తెలిసిందే. ఏదో ఆ అమ్మాయినిగురించి చెప్పి ఉంటుంది ఆయనతో. భోళాశంకరుడయిన తన తండ్రి అది ఆధారంగా అక్కడికి వచ్చాడు. కాని ఈ క్షణాన నిజం ఆయనకు తెలుస్తే ..... అసలే ఆయనకు తనమీద కోపం సుభద్రను పెళ్ళిచేసుకున్నాడని. అందుకు ఈ కారణం కూడా తోడయితే ..

తనకోసం కాచుక్కూచున్న పేషంట్లను కాసేపు కూచోమని చెప్పి మేడమీదకు వచ్చాడు చక్రపాణి అతనికి భార్యమీద కోపంగా ఉంది. గదిలో మంచంమీద కూచుని ఏదో అల్లుకుంటున్న సుభద్ర కంటపడగానే "నాన్నగారికి ఏం నూరి పోశావేం ?" అన్నాడు.

"ఏం ?" అన్నది సుభద్ర నవ్వుతూ.

చక్రపాణి కోపంగా ఏదో అనబోయి తమాయించుకుని "ఆయనకి నిజం తెలిస్తే ఏం జరుగుతుందో తెలియదా ?" అన్నాడు.

"తెలియకుండా ఎలా ఉంటుంది ?"

"తెలిసిన తరువాత ఆయన ఒప్పుకుంటారనా ? చక్రపాణి కంఠంలో హేళన ధ్వనించింది.

"ఆశ అదే !"

"ఫలితం అపజయమే "

"చూద్దాం "

చక్రపాణికి మరీ వొళ్ళు మండిపోయింది తండ్రితో పోయి అసలుసంగతి చెప్పేద్దామని బయలుదేరి గుమ్మంలో తండ్రి ఎదురవటంతో ఆగిపోయాడు ఆయన లోపలికొచ్చి "అమ్మాయిని చూచి వచ్చానమ్మా" అన్నాడు కోడలితో

"ఆయన అదే చెబుతున్నారు" అన్నది సుభద్ర లేచి నిలబడి.

శేషయ్యగారు ఒక్క క్షణం ఆలోచించి "తల్లి లేదు మరి" అన్నాడు

"ఎట్లా ఉంటుందిలెండి ?" అన్నాడుచక్రపాణి

"అదేమిటి ?" అన్నా డాయన ఆశ్చర్యంగా

ఆ ప్రశ్నతో చక్రపాణిలోని ఆవేశం కట్టలు తెంచుకుంది. ఇందిర జీవితచరిత్ర యావత్తూ పూసగుచ్చినట్టుగా చెప్పేశాడు. చివర్న "మీ కోడలుగా చేసుకోవటానికి యిష్టపడతారా ?" అన్నాడు ఆవేశంగానే.

శేషయ్యగారిలో కలిగిన మార్పును పసిగట్టగలిగింది సుభద్ర. ఆయనలో ఏదో తీవ్రమయిన సంఘర్షణ ప్రారంభమయింది. కొన్ని క్షణాలదాకా ఆయన కొడుకువంకా కోడలివంకా అయోమయంగా చూస్తూ ఉండిపోయాడు. ఆ తరువాత మంద్రస్వరంలో "నాకు యిష్టమేనా ?" అన్నాడు.

ఉలిక్కిపడ్డారు సుభద్రా చక్రపాణీ.

అవునమ్మా ! నీ కోరికా రాజా వాంఛితము తప్పకుండా నెరవేరుతుంది. అయితే దాని కారణం నీమీద అభిమానమూ వాడిమీద జాలీకాదు ఒక కథ.... ఆ కథ ...." ఆయన గొంతు గాద్గదికమై మాట పెగిలి రాలేదు. చక్రపాణి ఒక్క క్షణం దేనికోసమో అన్నట్టుగా నుంచుని చిరాగ్గా వెళ్ళిపోయాడు.

సుభద్రకి మావగారి ఆవేదన అర్థంకాలేదు. అయితే ఆయన నిర్ణయానికి మాత్రం ఆమె కళ్ళు ఆనందంతో తృప్తితో చెమర్చాయి. కొంతసేపు పోయాక "రాజాతో ఈ సంగతి చెబుతాను" అన్నది లేవబోతూ.

"కథ వినవా ?" అన్నాడాయన జాలిగా.

పెద్దంతమనిషి అలా బేలయిపోయేసరికి సుభద్ర భరించలేకపోయింది. ఆయనలో ఉన్న పసితనానికి, అమాయకత్వానికి ఆదే నిదర్శనమేమో ననిపించింది. ఆగిపోయి "చెప్పండి మామగారూ" అన్నది.

"నాకు ఒకవేలువిడిచిన పిన తల్లి కూతురు ఉండేదమ్మా ఆ అమ్మాయిపేరు పార్వతి. చాలా తెలివయినదీ, అందమైనదీను. తల్లిదండ్రులకి ఒక్కతే కూతురు కావటాన అతిగారాబంగా పెరిగింది నేనంటే ప్రాణం పెట్టేది.

"అందరూ ఆ అమ్మాయిని మేనబావ కిచ్చి వివాహం చెయ్యాలనే అనుకునేవారు. నాబోటి వాళ్ళు ఒకరిద్దరు అందుకు వ్యతిరేకించినా బలం ఆ వర్గందే అయింది అయితే విధి లిఖితం మరోలా ఉండిపోయింది ఆఖరిక్షణాన ఆ పెళ్లికుమారుడి తండ్రి — అంటే మా మావయ్య లాంఛనాలకీ కట్నాలకీ ఏదో యివ్వాలంటూ పట్టుబట్టాడు. పెళ్లి ఖర్చులకీ ఏవో నూత్రప్రాయమయిన లాంఛనాలకి సిద్ధమయిన మా బాబాయి అందుకు తూగలేకపోయాడు. ఫలితం పీటలమీద పెళ్లి ఆగిపోయింది.

"వారం రోజులు గడిచాయి "

"ఎనిమిదోరోజున మా బాబాయి రాసిన ఉత్తరం చూసి మా ఇంట్లో అంతా ఆశ్చర్యచక్కింది. పీటలమీద లేచిపోయిన ఆ బావా ఈమె దంపతులై చిలకా గోరింకల్లా ఏడెనిమిది నెలలపాటు రాజమండ్రిలో కాపురం చేశారు. ఆ అన్ని నెలల్లోనూ మా మామయ్య కొడుకుని మార్చటానికి ఎన్నో ప్రయత్నాలు చేశాడు. అతను మారలేదు.

ఈ విషయాలన్నీ విని ఆనందించినవాళ్లల్లో నేను ప్రథముడిని. అవును మరి ! అశుభం శుభం ఎరగనివాళ్ల జీవితాలను నాశనంచేయ సంకల్పించిన వాళ్ళని ఎదురునిలిచి గెలిచాడంటే ఆనందంగానే ఉంటుంది. ఓసారి ఏదో రాజమండ్రి పోవాల్సిన పని తగిలి వాళ్ళ యింటికి వెళ్ళాను ఇల్లు తాళం వేసి ఉంది ఎక్కడికి వెళ్ళారని పక్కింటివాళ్ళని అడిగాను. ఆయన నన్ను మర్యాదచేసి కూచోబెట్టి, "వారు మీకు బంధువులా మాష్టారూ ?" అన్నాడు. అవునన్నాను. "అతని తండ్రీ తల్లీ నిన్న వచ్చారు. వాళ్లవెంట వెళ్ళిపోయాడతను. ఆ అమ్మాయి కాళ్లావేళ్లా పడి ఏడిచింది. అయినా ఆ రాతి గుండె కరగలేదు పయిగా నీవల్ల అయినవాళ్లందర్నీ దూరం చేసుకున్నాను. సుఖశాంతులు లేకుండా చేస్తున్నావ్ అని తిట్టిపోశాడు అతను వెళ్లిపోయాక ఏం అఘాయిత్యం చేస్తుందోనని వెయ్యి కళ్ళు కనిపెట్టిచూశాం కనుచీకటి పడ్డాక కాస్త యివతలికి వొచ్చి తిరిగివెళ్లి చూసేసరికి లేదు. ఏమయిందో ఏమో ?" అన్నాడు నాకు నోట మాట రాలేదు. ఎంతపనిచేశాడు పాపాత్ముడు అనిపించింది అయితే నేను చెయ్యగలిగిందేముంది? మా యింట్లో అంతా దాని దురదృష్టానికి వాపోయారు. ఏమయితేనేం ? దాని జీవితం అలా నాశనమయిపోయింది ఆ తరువాత పార్వతి ఏదో అనువత్రిలో ప్రసవించిందనీ ఆడపిల్లను కన్నదనీ కథలుగా ప్రచారమయ్యాయి ఆడపిల్ల కలిగితే కలిగిఉండవచ్చు ఎందుకంటే నేను వెళ్లిన నాటికి ఆమె చూలాలే ఇందిర సంగతి వినంగానే ఆ కథంతా గుర్తొచ్చింది. నువ్వే చెప్పమ్మా ? ఇందిరే నా చెల్లెలికూతురయితే అలా విదిలించెయ్యగలనా ?"

మాటలు పూర్తయేసరికి శేషయ్యగారి కంఠం బొంగురుపోయింది. కన్నీరు ధారలుగా కారిపోయింది. సుభద్రకు ఆయన బాధ అర్థమయింది అది అంతే మరి అయితే అంతటి ఉన్నతంగా ఆలోచించగలగటం నిజంగా గొప్పతనమే ! ఆమె లేచి ఉత్సాహంగా "ఇప్పుడే వస్తాను మావగారూ" అంటూ హాల్లోకి వొచ్చింది రాజా కూచుని ఉన్నాడు శుభవార్త చెవిని వేసేసరికి అతగాడు ఎగిరి గంతువేసి, "ఆ ఆదిమూర్తిగాడి నేపాళం భూపాళానికి పంపించేస్తాను"అంటూ గబగబా వెళ్లిపోయాడు

ఆ రాత్రి సుభద్ర "ఆయనకున్నపాటి తెగింపు మీకు లేకపోయింది ? ఎందుకు మళ్లీ అంతంత చదువుకున్నారు ?" అన్నదానికి "అది తెగింపు కాదు మేడమ్ ! ఒకరకమయిన స్వార్థం" అన్నాడు చక్రపాణి.

సుభద్ర అతని వంక కోపంగా చూసి "అవునులెండి ! మీ లొక్కరే నిస్వార్థజీవులు" అన్నది వెటకారంగా. ★

---

ఒకడు:-కందిపప్పు సేరెంత?

షావుకారు:-ఇప్పటివరకు 75 న. పైలు అమ్మింది. కాని కొత్త జీతాల మార్పువల్ల రూపాయి దాకా పెరిగింది. అంతే.

సి. భన్యాసయ్యశర్మ (విశాఖపట్నం.)